RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -217 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 6 జూన్ 2025



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్




**బెంగళూరు :** ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ విజయాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం విషాదంతో ముగిసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ప్రభుత్వంపై సీరియస్ అయ్యింది. కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారని ప్రశ్నించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవ వేడుకల సందర్భంగా బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కర్ణాటక హైకోర్టు బుధవారం అధికారిక విచారణ ప్రారంభించింది. ఈవెంట్ల క్రమం, భద్రతా సన్నద్ధత, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు, ఈవెంట్ నిర్వాహకులు, అధికారుల మధ్య సమన్వయాన్ని వివరిస్తూ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలని పేర్కొంది. అందుకు ఐదు రోజుల సమయం ఇస్తూ కోర్టు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్ బెంగళూరు యాజమాన్యం ఇరుక్కుంది. తొక్కిసలాట జరగడానికి కొన్ని గంటల ముందు ఖీఅః యాజమాన్యం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పోస్ట్ పెట్టింది. దీనిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతుంది. మరోవైపు దర్యాప్తులో భాగంగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఖూఅం) సీనియర్ సభ్యుల్ని కూడా ప్రశ్నించనున్నారు. సన్మాన వేడుకను ప్లాన్ చేయడంలో వారి పాత్రను ఇప్పుడు బెంగళూరు పోలీసులు మెజిస్టీరియల్ దర్యాప్తు ప్యానెల్ సమీక్షిస్తోంది. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు, ఖీఅః అధికారిక ఖాతా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. సాయంత్రం 5 గంటలకు విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు విక్టరీ పరేడ్ ప్రారంభమవుతుందని ధృవీకరిస్తుంది అందులో పేర్కొన్నారు. స్టేడియం లోపల సన్మాన కార్యక్రమం జరుగుతుందని కూడా చెప్పారు. ఉచిత పాస్‌ల కోసం లింక్ కూడా ఇచ్చారు. అభిమానులు పోలీసు మార్గదర్శకాలను పాటించాలని అభ్యర్థించారు. ఆ పోస్ట్‌లో, "విజయోత్సవ కవాతు తర్వాత చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు జరుగుతాయి. అభిమానులు అందరూ రోడ్ షోను ప్రశాంతంగా ఆస్వాదించగలిగేలా పోలీసులు , ఇతర అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని అభ్యర్థిస్తున్నాము. ఉచిత పాస్‌లు (పరిమిత ప్రవేశం) బష్ణనీజూ.తీనీఎజీశ్రీఇష్ణజీశ్రీశ్రీవనిణవతీబ.ఇనీఎలో అందుబాటులో ఉన్నాయి." అని వెల్లడించారు.

**కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 11 మంది అభిమానులు మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆర్సీబీ యాజమాన్యం ముందుకు వచ్చింది. మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ తమ అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించింది.ఈ ఘటనలో గాయపడిన వారికి కూడా అండగా నిలవాలని ఆర్సీబీ నిర్ణయించింది. వారి చికిత్స ఖర్చుల నిమిత్తం 'ఆర్సీబీ కేర్స్' పేరిట ప్రత్యేకంగా నిధులు సేకరించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా, కర్ణాటక ప్రభుత్వం కూడా ఈ దుర్ఘటనపై తక్షణమే స్పందించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ దుర్ఘటనపై ఆర్సీబీ యాజమాన్యం తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట వార్త విని గ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆర్సీబీ తమ ప్రకటనలో పేర్కొంది. మీడియా కథనాల ద్వారానే ఇది తమ దృష్టికి వచ్చిందని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని తెలిపింది."మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత ముఖ్యం. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ కష్ట సమయంలో మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం, దయచేసి అందరూ సురక్షితంగా ఉండండి" అని ఆర్సీబీ యాజమాన్యం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అభ్యర్థించింది.

## కొడుకు మృతిపై తల్లడిల్లిన తల్లి కన్నీటి పర్యంతమైన డిప్యూటీ సీఎం



ఐపీఎల్ 2025లో టైటిల్ దక్కించుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవంలో తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సమయంలోఅనేక హృదయవిదారక దృశ్యాలు, కథనాలు అందర్నీ కలచి వేస్తున్నాయి. ముఖ్యంగా క్రికెట్ మీద పిచ్చితో, తమ అభిమాన క్రికెటర్లను చూడాలన్న ఆశతో వచ్చిన యువకులు ప్రాణాలు కోల్పోవడం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది ఇలా ఉంటే "పోస్ట్‌మార్టం చేయకుండానే తన కొడుకు మృతదేహాన్ని ఇవ్వాలని బిడ్డను కోల్పోయిన తల్లి వేడుకుంది. దీనిపై ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ భావోద్వేగానికి లోనయ్యారు. తల్లి బాధను అర్థం చేసుకోగలం. కానీ అది చట్టపరమైన ప్రక్రియ అంటూ శివకుమార్ కన్నీటి పర్యంతమయ్యారు. నిన్న బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన తండ్రిని ఓదార్చడం ఎవ్వరి తరమూ కాలేదు. "కనీసం నా కొడుకు మృతదేహాన్ని నాకు ఇవ్వండి. పోస్ట్‌మార్టం చేయవద్దు, ముక్కలుగా కోయవద్దు.." అంటూ అధికారులను వేడుకున్నాడు. తనకు తెలియకుండానే వచ్చాడు.. ఇప్పుడు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎవ్వరొచ్చినా నా బిడ్డను తీసుకురాలేరు అంటూ కన్నీరుమున్నీరయ్యాడు కేంద్ర మంత్రి శోభా కరంద్లజే శివకుమార్ వెంటనే రాజీనామా చేయాలని తొక్కిసలాటపై దర్యాప్తు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శివకుమార్ స్పందించారు. ఈ విషాదంపై బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కాగా సంఘటన జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పారు. 35వేల మంది కూర్చునే సామర్థ్యం ఉన్న స్టేడియంలో భారీ జనసమూహం సరిపోలేదన్నారు. మరోవైపు ఊహించని దానికంటే సుమారు 8 లక్షల మంది జనం రావడంతోనే ప్రమాదం జరిగిందని కర్ణాటక హెూంమంత్రి జి. పరమేశ్వర తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అలాగే ఈ విషయంపై మెజిస్టీరియల్ దర్యాప్తునకు ఆదేశించినట్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ప్రకటించారు.

# అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే



**దిల్లీ:** దేశ రాజధానిలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లి దండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. "కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం. సామాన్యుడి ప్రాణం విలువ చాయ్ కప్పు కంటే చౌకనా?.. 'తొక్కిసలాట'పై హర్ష్ గోయెంకా పోస్ట్ డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుంది" అని న్యాయస్థానం పేర్కొంది.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**చత్తీస్‌గఢ్:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతిచెందారు. గురువారం ఉదయం నుంచి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో సుధాకర్ మృత్యువాత పడ్డారు. ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు చేపట్టింది. తమతో చర్చలు జరపాలనే మావోయిస్టు పార్టీ ఇదివరకే విజ్ఞప్తి చేసినా అ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్న హిడ్మాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, తాజాగా మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నారు సుధాకర్. అయితే గత ఆరు నెలల్లో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మృతిచెందారు. సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభు త్వంతో జరిగిన చర్చల్లో సుధాకర్ పాల్గొన్నారు. కాగా, వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేదాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావో?యిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఇదిలా ఉంచితే, మావోయిస్టులపై కేంద్ర చేపడుతున్న చర్యలకు నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది మావోయిస్టు కేంద్ర కమిటీ. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జూలై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది.

## 4,866కు యాక్టివ్ కేసులు.. ఏడుగురు మృతి



**న్యూఢిల్లీ :** దేశంలో కోవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 1,238 కొత్త కేసులు నమోదు కాగా, ఏడుగురు మృతి చెందారు. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కి చేరింది. కోవిడ్-19 కారణంగా మహారాష్ట్రలో ముగ్గురు,ఢిల్లీలో ఇద్దరు, కర్ణాటకలో ఇద్దరు మృతి చెందారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కేరళలో కొత్తగా 114 కేసులు నమోదయ్యాయి. దేశంలో అత్యధికంగా కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో కేసులు నమోదయ్యాయి. కేంద్రం గురువారం దేశవ్యాప్తంగా కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించనుంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలలోని ఆసుపత్రుల సంసిద్ధతను తనిఖీ చేయనుంది. వైద్యాధికారులు ఆక్సిజన్ సరఫరా, అవసరమైన మందుల ఏర్పాట్లను పరిశీలించనున్నారు. అలాగే దేశంలోని ప్రధాన ఆసుపత్రులలో వెంటిలేటర్ల లభ్యతను అంచనా వేయనున్నారు. ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన ఎన్‌బీ .1.8.1 ఉప-వేరియంట్ కోవిడ్-19 కేసుల పెరుగుదల కారణమని వైద్యులు చెబుతున్నారు.

# శర్మిష్ట పనోలికి మధ్యంతర బెయిల్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ట పనోలికి కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 10,000 పూచీకత్తు(బెయిల్ బాండ్) సమర్పించాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. 'లా' విద్యార్థిని అయిన 22 ఏళ్ల శర్మిష్టని కోల్‌కతా పోలీసులు గత వారం గుర్గాంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆమెను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ వారం ప్రారంభంలో కోర్టు పనోలికి మధ్యంతర బెయిల్ నిరాకరించింది. 'చూడండి, మనకు వాక్ స్వాతంత్ర్యం ఉంది. కానీ దాని అర్థం మీరు ఇతరులను బాధపెట్టడానికి కాదు. మన దేశం వైవిధ్యమైనది, వివిధ కులాలు, మతాలు, మతాలకు చెందిన వ్యక్తుల గురించి వ్యాఖ్యలు చేసేప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలి'. అని జస్టిస్ పార్థ సారథి ఛటర్జీ అన్నారు. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో శర్మిష్టపై దాఖలైన ఫిర్యాదులో ఎటువంటి నేర ప్రవృత్తి లేదని పనోలి తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ఇండియా-పాకిస్థాన్ అంతటా సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగిందని.. వీరిలో ఎక్కువమంది పర్యాటకులని ఆయన కోర్టుకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఇలా ఉండగా, పనోలి అరెస్టు పశ్చిమ బెంగాల్ తోపాటు, యావత్ దేశంలో రాజకీయ వివాదానికి దారితీసింది. బెంగాల్‌లో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శర్మిష్ట పనోలి అరెస్టును "సెలెక్టివ్ ఎన్‌ఫోర్స్‌మెంట్"గా అభివర్ణించింది. అంతేకాదు, కోల్‌కతా పోలీసులు తొందరపాటుతో వ్యవహరించారని ఆరోపించింది. అటు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా శర్మిష్ట అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాను శర్మిష్టకు అండగా ఉంటానని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదన్నారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్న నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఇదే ఉగ్రమూక.. 2023 డిసెంబర్‌లో పూంఛ్‌లో, 2024 అక్టోబర్‌లో గుల్‌మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు.

**న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనౌలీకి మధ్యంతర బెయిల్**

ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రంతికి గురింది. దీనికి ప్రతీకారంగా ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే.

ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -217 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 6 జూన్ 2025






# పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుద్దాం

## అనంతవరంలో మొక్కలు నాటిన చంద్రబాబు... కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కల్యాణ్

- అమరావతిలో వెయ్యి మంది విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు, ఈ ఏడాది ఐదు కోట్లు నాటాలని లక్ష్యం
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే ప్రభుత్వ ధ్యేయమన్న సీఎం
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి
- గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పచ్చదనం తగ్గిందంటూ చంద్రబాబు విమర్శ

**అమరావతి జూన్ 6ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేడు (జూన్ 5) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అనంతవరం ఏడీసీఎల్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. వెయ్యి మంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరావతిలో నేడు చేపట్టిన ఈ కార్యక్రమం ఒక చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. మిగతాది 4లో...

# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!



- ట్రంప్ సంచలన నిర్ణయం..
- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ నిషేధాజ్ఞలు
- జాతీయ భద్రతే ప్రధాన కారణమన్న వైట్‌హౌస్
- ప్రస్తుత విద్యార్థుల వీసాల రద్దుకు కూడా ఆదేశాలు
- ఇంకా అధికారికంగా స్పందించని హార్వర్డ్
- ట్రంప్ చర్యపై విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర ఆందోళన
- అమెరికా విద్యా విధానంలో భారీ మార్పుగా విశ్లేషణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. మిగతాది 4లో...

# నేటి నుంచి ఏపీలో డీఎస్సీ

## అమల్లో నిమిషం రూలు..


4లో

# ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్...

- గుంటూరులో ఈ నెల 27 నుండి 29 వరకు ఏఐ హ్యాకథాన్
- 27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం
- ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం

**అమరావతి జూన్ 6ఆంధ్ర ప్రగతి:** పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలను వివరించిన గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులుప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో కృత్రిమ మేధస్సు సాంకేతికతతో పోలీసింగ్‌లో నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 27 నుండి 29 వరకు గుంటూరులో ఏఐ హ్యాకథాన్ నిర్వహించనుంది. మిగతాది4లో...






4లో

# చెట్లే మనిషి ఆనవాళ్లు

- వచ్చే ఏడాదికి ఐదు కోట్ల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యం
- నల్లమల కోసం పని చేస్తున్న శ్రీ అంకారావు జీవితం స్ఫూర్తిదాయకం
- అడవుల పెంపకమే కాదు... కార్చిచ్చుల నివారణకు సదస్సులు
- పర్యావరణంపై అవగాహన కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

# రెండు డీఏలకు ఓకే

## : రాష్ట్ర మంత్రివర్గంలో పలు కీలక నిర్ణయాలు

- ఒకటి ఇప్పుడే చెల్లింపు..రెండోది ఆరు నెలల్లో
- బకాయిలు ప్రతీనెలా చెల్లింపులు
- ఉద్యోగుల కోసం హెల్త్ కేర్ ట్రస్టు ఏర్పాటు
- సన్నధాన్యం పండించే రైతులకు
- ప్రోత్సాహకాలు..బోనస్ కొనసాగింపు
- నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు
- ఐదున్నర గంటలపాటు సుదీర్ఘ భేటీ



**హైదరాబాద్జూన్ 6ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో ఒక డీఏను వెంటనే చెల్లించాలని, రెండో డీఏను మరో ఆరు నెలల్లో చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ విరమణ చేసిన వారిని తిరిగి నియమించుకోవద్దంటూ ఆయా సంఘాలు కోరిన నేపథ్యంలో, దానికి ప్రభుత్వం అంగీకరించింది. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి వారి పూర్వ స్థానాల్లోకి తీసుకొచ్చేందుకు సర్కారు ఓకే అన్నది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. ఐదున్నర గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంబంధిత వివరాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. విలేకర్ల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల తయారీ

- రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు..
- రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన భాగాల తయారీపై ఒప్పందం
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ మధ్య డీల్
- హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల ఉత్పత్తి
- 2028 ఆర్థిక సంవత్సరం నాటికి తయారీ ప్రారంభం లక్ష్యం
- ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విడిభాగాల తయారీ ఇదే మొదటిసారి

4లో

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి


4లో

# ఆదర్శంగా నిలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని, ఈ సంవత్సరం మొత్తంగా ఐదు కోట్ల మొక్కలు నాటాలనేది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "ఈరోజు మీరు చేసిన కార్యక్రమం అమరావతిలో ఒక చరిత్ర సృష్టించబోతుంది. మన మిత్రులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు ఒక కోటి చెట్లను నేడు నాడుతున్నాం. ఈ సంవత్సరం ఐదు కోట్ల మొక్కలు నాటబోతున్నాం" అని వివరించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం (గ్రీన్ కవర్) సాధించడమే అంతిమ లక్ష్యమని, ఇది సాకారమైతే దాని ప్రభావం ఎంతో గొప్పగా ఉంటుందని, ఈ విషయంలో దేశానికే కాకుండా ప్రపంచానికే మనం ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.

1972 నుంచి జూన్ 5వ తేదీన ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేస్తూ, ఈ ఏడాది 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి' అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించి, రీసైకిల్ వంటి పద్ధతుల ద్వారా దానిని ఎలా ఉపయోగించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన పెంచడమే దీని ఉద్దేశమని చంద్రబాబు అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 36,742 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉందని, ఇది రాష్ట్ర మొత్తం విస్తీర్ణంలో 22.96 శాతం అని చంద్రబాబు తెలిపారు. "మన రాష్ట్రానికి ఒక పెద్ద అడ్వాంటేజ్ ఏంటంటే, రాయలసీమలో నల్లమల అడవులు ఉన్నాయి. రాయలసీమలో హార్టికల్చర్ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతోంది. దీనివల్ల మైదాన ప్రాంతాల్లో కూడా చెట్లు పెరుగుతున్నాయి, పచ్చదనం వృద్ధి చెందింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం గ్రీన్ కవర్ 30.05 శాతంగా ఉందని, దీనిని 50 శాతానికి తీసుకెళ్లడమే అందరి లక్ష్యమని పునరుద్ఘాటించారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లు నాటడంపై అవగాహన లేకుండా వ్యవహరించిందని, కేవలం ఫోటోల కోసమే మొక్కలు నాటి వదిలేసేవారని విమర్శించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా చెట్ల పెంపకంపై శ్రద్ధ చూపలేదని, చెట్ల వల్ల ఉపయోగం తెలియక నరకడానికే ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



## చెట్లే మనిషి ఆనవాళ్లు

**● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్**

అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్న శ్రీ పవన్ కళ్యాణ్'మా చిన్ననాటి కాలంలో మిత్రులకు ఇంటి చిరునామా చెప్పేటపుడు గుర్తులుగా చెట్ల పేర్లు చెప్పేవాళ్లం. మా ఇంటి ముందు ఫలానా చెట్టు ఉంటుందనో, వారి ఇంటి ముందు గోరింటాకు చెట్టు అంటూ ఆనవాళ్లు చెప్పేవాళ్లం. మనిషికి ఆనవాళ్లు చెట్లు, వృక్షాలే. వాటితో మన జీవనం.. జీవితం ముడిపడి ఉంద'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. నా వ్యక్తిగత జీవితంలో ఇప్పటి వరకు పర్యావరణాన్ని పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు చేశానని, ఇక మీదట దాన్ని సమాజం మొత్తానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాడికొండ నియోజకవర్గం, అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితోపాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు హాజరై మొక్కలను నాటి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటడం... వచ్చే ఏడాదికల్లా అయిదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారు.



శ్రీ అంకారావును అటవీ శాఖ సలహాదారుగా నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఈ వేదిక నుంచి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి శ్రీ పొంగూరు నారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్, తాడికొండ ఎమ్మెల్యే శ్రీ తెనాలి శ్రవణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ శ్రీ కృష్ణయ్య, అమరావతి డవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ శ్రీ లక్ష్మీ పార్థసారధి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరాము, పీసీసీఎఫ్ శ్రీ ఎ.కె.నాయక్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు.క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది.ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక (%ణఱఙవతీంఱ్ఎ, జునబఱ్ఎ, ఖఅఎ ×అఎశ్రీబంఱఅశీఅ% – డీఈఐ) కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధించడానికి, అలాగే మరో ఏడు దేశాల నుంచి ప్రవేశాన్ని పరిమితం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు కనిపిస్తోంది.

ఈ నిషేధంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. విద్యా నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి ప్రతిష్ట కోసం తన విభిన్న అంతర్జాతీయ విద్యార్థుల సమూహంపై ఎక్కువగా ఆధారపడే ఈ సంస్థ, గతంలో కూడా విదేశాల నుంచి విద్యార్థులను చేర్చుకునే తమ సామర్థ్యాన్ని దెబ్బతీసే ఫెడరల్ ప్రయత్నాలను సవాలు చేస్తూ న్యాయపోరాటం చేసింది.

ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ ఉత్తర్వు విద్యా స్వేచ్ఛకు ప్రమాదకరమైన సంకేతమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో ప్రపంచ నాయకుడిగా అమెరికాకున్న ఖ్యాతిని ఇది దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున... హార్వర్డ్‌లో, ఇతర అమెరికా విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి

### నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం - సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన

**రాయ్‌పూంజూన్ 6ఆంధ్ర ప్రగతి:**

మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు– భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు– లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ–ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ–కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ– సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు– బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్...

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాన్ని 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరులోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడంలో యువతరం తమదైన చొరవ చూపనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సమన్వయంతో నిర్వహించే ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం కల్పించారు.దీంతో యువ ఇంజినీర్లు ఇందుకు సంబంధించి వర్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, కృత్రిమ మేధ ఉపయోగాలు, పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలపై గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు వివరించారు.

## హజ్ లో 1618 మంది రాష్ట్ర యాత్రికులు

**పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తి**

**సమన్వయంతో హజ్ యాత్రికులకు అన్ని ఏర్పాట్లు**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి **జూన్ 6ఆంధ్ర ప్రగతి:**

రాష్ట్రం నుంచి హజ్ కు వెళ్లిన యాత్రికులందరూ గురువారం పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తిచేయడం జరిగిందని అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన మొత్తం 1618 మంది యాత్రికులు, పవిత్ర మక్కా నుండి బయలు దేరి, మీనా క్యాంపుకు,అక్కడి నుండి పవిత్ర అరాఫత్ మైదానానికి సురక్షితంగా చేరుకుని అరాఫత్ ప్రార్థనలు ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. గురువారం రాత్రికి ముజ్దలిఫా లో బస చేసి, శుక్రవారం ఉదయం మీనా చేరుకొని తదుపరి హజ్ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. హజ్ యాత్రలో మొత్తం కార్యక్రమాలలో హజ్ యాత్రికులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున సౌదీ అరేబియా – ఇండియన్ కౌన్సులేట్ జనరల్ తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయడం జరుగుచున్నదని తెలిపారు. ప్రస్తుత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్ స్పెక్టర్లు, హాజీల తో అనుసంధానం చేయడం వలన హజ్ యాత్రికులకు సౌలభ్యంగా మారిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## నేటి నుంచి ఏపీలో డీఎస్సీ

**అమల్లో నిమిషం రూలు..**

**అమరావతి జూన్ 6ఆంధ్ర ప్రగతి:**

విజయవాడ: ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జూన్ 6వ తేదీన ప్రారంభం అయ్యే పరీక్షలు.. జులై 6వ తేదీన ముగియనున్నాయి. ప్రతీ రోజూ రెండు సెషన్ల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఓ సెషన్.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఇంకో సెషన్ ఉండనుంది. ఈ పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హాల్ టికెట్లకు సంబంధించి అభ్యర్థులకు విద్యాశాఖ ఓ వెసులుబాటును కల్పించింది. అందులో ఏవైనా తప్పులు ఉంటే పరీక్ష కేంద్రాల వద్ద సరిచేసుకోవచ్చని ప్రకటించింది.

విజయవాడ: ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జూన్ 6వ తేదీన ప్రారంభం అయ్యే పరీక్షలు.. జులై 6వ తేదీన ముగియనున్నాయి. ప్రతీ రోజూ రెండు సెషన్ల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఓ సెషన్.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఇంకో సెషన్ ఉండనుంది. ఈ పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హాల్ టికెట్లకు సంబంధించి అభ్యర్థులకు విద్యాశాఖ ఓ వెసులుబాటును కల్పించింది. అందులో ఏవైనా తప్పులు ఉంటే పరీక్ష కేంద్రాల వద్ద సరిచేసుకోవచ్చని ప్రకటించింది.

శుక్రవారం మొత్తం 154 సెంటర్లలో పరీక్షలు జరగనున్నాయి. ఆన్‌లైన్ విధానం ద్వారా అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా లోపలికి అనుమతించబోమని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. నిమిషం రూలును దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ముందుగానే ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లటం ఉత్తమం. ఇక, హాల్ టికెట్‌లో తప్పులు ఉంటే అభ్యర్థులు భయపడాల్సిన అవసరం లేదు. పరీక్ష కేంద్రాల వద్దే వాటిని సరి చేసుకునే అవకాశం ఉంది.

హాల్ టికెట్లో ఫొటో లేకపోతే రెండు ఫొటోలను తీసుకెళ్లాలి. ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలను చూపించాలి. ఏపీ మెగా డీఎస్సీలో భాగంగా మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇక, మెగా డీఎస్సీకి 3,35,401 మంది అప్లై చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 మంది అప్లికేషన్లు అందాయి. కొంతమంది తమ అర్హతలకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు.

## హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల తయారీ

**● రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు..**

**హైదరాబాద్జూన్ 6ఆంధ్ర ప్రగతి:**



భారత రక్షణ రంగంలో స్వావలంబన దిశగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మరో ముందడుగు పడింది. భారత వైమానిక దళానికి వెన్నెముకగా ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన అత్యంత కీలకమైన భాగాలను ఇకపై హైదరాబాద్‌లో తయారు చేయనున్నారు. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్) మధ్య ఒక ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం ప్రకారం, రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన విడిభాగాలను హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తారు. రఫేల్ విమాన భాగాలను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఏరో స్పేస్ రంగంలో భారతదేశం సాధిస్తున్న ప్రగతికి, పెరుగుతున్న తయారీ సామర్థ్యానికి ఈ ఒప్పందం ఒక నిదర్శనంగా నిలుస్తుంది.

2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విడిభాగాల ఉత్పత్తిని ప్రారంభించాలని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం అవసరమైన ఏర్పాట్లను సంస్థ వేగవంతం చేయనుంది.ఈ సందర్భంగా డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ మాట్లాడుతూ, "భారత్‌లో మా కార్యకలాపాలను మరింత విస్తరించడంలో ఇది ఒక నిర్ణయాత్మక ముందడుగు. భారత రక్షణ రంగానికి మా సేవలను అందించే అవకాశాన్ని మరింతగా పెంచుతున్నందుకు సంతోషిస్తున్నాం. ఈ నిర్ణయం ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది" అని తెలిపారు.టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) సీఎండీ సుకరన్ సింగ్ ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. "భారత రక్షణ రంగ చరిత్రలో ఇది ఒక మైలురాయి వంటిది. డసో ఏవియేషన్‌తో కుదిరిన ఈ ఒప్పందం, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తయారీ నైపుణ్యాలను, సామర్థ్యాలను మరోసారి ప్రపంచానికి తెలియజేస్తుంది. భారతదేశ వైమానిక, రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.




# ఘనంగా పర్యావరణ దినోత్సవం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ మున్సిపల్ కార్యాలయం నుండి పద్మావతి నగర్‌లోని ఇండోర్ స్టేడియం వరకు పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు మరియు పౌరులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించే ఉద్దేశంతో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ అనంతరం ఇండోర్ స్టేడియం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సహాయ కమిషనర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఇంజనీర్, గనుల శాఖ సహాయ సంచాలకులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, ప్రజల పాత్ర, తీసుకోవలసిన చర్యలపై ప్రసంగించారు. కార్యక్రమంలో జెఎస్డబ్ల్యు సిమెంట్స్, రామ సిమెంట్స్, ఎస్పీవై ఆగ్రో కెమికల్స్, ప్రైవేట్ ఆసుపత్రులు తదితర సంస్థలు పాల్గొని ర్యాలీ మరియు మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో తమ పాత్రను పోషించాయి.






## నంద్యాల పట్టణంలో భూ పోరాటాన్ని కొనసాగిస్తాం.

### -ఆర్ ఎస్ పి రాష్ట్ర కన్వీనర్ సుబ్బారాయుడు.

### -ఆర్ ఎస్ పి లో చేరిన వివిధ ప్రజాసంఘాల నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05: నంద్యాల పట్టణంలో వివిధ ప్రజాసంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి ఆర్ ఎస్ పి పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించడం జరిగిందని ఆర్ ఎస్ పి రాష్ట్ర కన్వీనర్ సుబ్బారాయుడు తెలిపారు. నంద్యాల జిల్లా కన్వీనర్ గా సుబ్బారాయుడును ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజసమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో ముందుంటామని తెలిపారు. అలాగే ఇండ్లసమస్యలపై, భూపోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. యు టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అవాలంబిస్తున్న కార్మికుల వ్యతిరేక చట్టాలను తిప్పికొడతాంమన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ ఎస్ పి నాయకులు కళ్యాణ్, గోపి, అయ్యన్న, ప్రసాద్ సుబ్బయ్య, రాజకుమార్, సుధీర్ తదితరులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.



## కార్మిక హక్కులు హరిస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తాం. -సీఐటీయూ

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05: లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జూల్కై 9న కార్మికవర్గం దేశవ్యాపితంగా సమ్మెకు సన్నద్ధమవుతున్న దశలో మన రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ గా తీవ్రంగా ఖండిస్తున్నమని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం ఏ నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి వీ, బాల వెంకట్ లు అన్నారు. ఈ సందర్బంగా వారు గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకం. కార్మికుల రక్తమాంసాలు పిండి కార్పొరేట్‌లకు లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణం. పైగా కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. ఒకవైపు ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నది. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివృద్ధి నిరోధకమైంది. తక్షణం లేబర్ కోడ్స్‌ను, దాని అనుబంధ రూల్స్‌ను ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. దీనికి వ్యతిరేకంగా జూల్కై 9న జరగనున్న జాతీయ సమ్మె దేశవ్యాప్తంగా 10 దేశవ్యాప్త కార్మిక సంఘాలు సమ్మెకు పిలిపిచ్చాయని కేంద్రంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసల్లాగా చేసే ప్రయత్నం నీకు మన రాష్ట్రంలో లో ఉన్న టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైనటువంటి ద్రోహం చేస్తూ క్యాబినెట్లో కార్మిక హక్కుల పని గంటల పై నిర్ణయం చేయడం సరైనది కాదు అని ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని వారు అన్నారు. ఈ విధానాన్ని యావత్ కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలనారు.




## మహానందిలో పర్యావరణ దినోత్సవం.





**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 05:** వృక్షో రక్షితి రక్షితః పిలుపునిస్తూ మహానందిలో అధికారులు గురువారం మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మహానంది ఆలయం వెనుక గోశాల సమీపంలో మహానంది మండల తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో దౌలత్, మహానంది దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, ఫారెస్ట్ రేంజర్ దినేష్ కుమార్ రెడ్డి , మహానంది ఆలయ ఏఈఓ మధు మొక్కలను నాటారు. మొక్కలను మనము మన అందరం నాటి వాటిని సంరక్షిస్తే అవి వృక్షాలు కావడమే కాక మనలను కాపాడడమే కాక, కాలక్రమేనా మన తర్వాత తరాలకు కూడా రక్షణను ఇస్తాయని అధికారులు తెలిపారు. పర్యావరణ సమతుల్యం దెబ్బ తినకుండా కాపాడడంతోపాటు, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు అభివృద్ధి చెందడం వల్ల పల్లెలు, పట్టణాలు, రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఇళ్ల ముందు , పంట పొలాల గట్ల వద్ద ,రోడ్ల వెంట కానీ మొక్కలు పెంచాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది అధికారులు మహానంది దేవస్థానం వెనుక భాగాన ఉన్న అటవీ ప్రాంతం చుట్టుపక్కల ప్రాంతాలలో మూగజీవాలకు ,ప్రకృతికి, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ మరియు ఇతర వాటిని సేకరించి దూర ప్రాంతాల్లోని డంపు యార్డులకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిఆర్ఓలు హైమావతి, రామకృష్ణ, ఎఫ్ ఎస్ ఓ నాగేంద్ర, ఎఫ్ బి ఓ లు ప్రతాప్, శ్రీనివాసులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల బిల్లులు "నిధి" పోర్టల్ లో ఎక్కించకపోవడానికి

# కారణం ఏంటి.!

- రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో ఎక్కిస్తున్నారు.
- నంద్యాల మున్సిపాలిటీ కి వర్తించదా.
- హస్తవాసి కోసమే ఎక్కించడం లేదా.
- 6 కోట్ల బిల్లులు రాక ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టర్లు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:** రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్లు,మున్సిపాలిటీలు ఒక ఎత్తు అయితే నంద్యాల మున్సిపాలిటీ మరో ఎత్తుగా చరిత్రలో నిలిచిపోతుంది.నంద్యాల మున్సిపాలిటీలో హస్తవాసి బాగా ఉంటేనే ఏ పనులైనా జరుగుతాయనడానికి సందేహం లేదనిపిస్తుంది.వైసిపి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయల పనులు చేశారు.రోజులు,సంవత్సరాలు గడిచినా కాంట్రాక్టర్ల కు బిల్లులు రాక కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.మరి కొన్ని ప్రాంతాల్లో బిల్లులు ఎక్కించడానికి,మంజూరు చేయడానికి 5 శాతం మామూళ్లు తీసుకొని బిల్లులు ఒకే చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.బిల్లులు కోసం అప్పటి మున్సిపల్ మినిస్టర్ను కాంట్రాక్టర్లు కలిసిన ప్రయోజనం కనిపించలేదు.ఎన్నికల ముందు కాంట్రాక్టర్లు చిన్న పని సైతం చేయకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది.ప్రభుత్వాలకు మంచి పేరూ రావాలంటే అభివృద్ధి చూసి ప్రజలు ఓటు వేస్తారు.ఈ నేపథ్యంలోనే గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంట్రాక్టర్ల ముఖాల్లో ఆశలు చిగురించాయి.రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టర్లు అందరూ తమ సమస్యలు మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణను కలసి తమ సమస్యలు విన్నవించుకున్నారు.గతంలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు అన్ని నిధి పోర్టల్ లో ఎక్కించాలని అన్ని కార్పొరేషన్లు,మున్సిపాలిటీలకు ఆదేశాలు మంత్రి ఇచ్చారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నీ అన్ని ప్రాంతాల్లో కాంట్రాక్టర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు నిధి పోర్టల్ లో ఎక్కిస్తున్నారు.నిధి పోర్టల్ లో ఎక్కించిన బిల్లులను ఆధారంగా ప్రభుత్వం విడతలవారీగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు.అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న సామెతలా మంత్రి ఆదేశాలు ఇచ్చినా నంద్యాల మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులు నిధి పోర్టల్ లో ఎక్కించకపోవడంలో మతలబ్ ఏంటో అర్థం కాని పరిస్థితి.నంద్యాల పట్టణంలో 2023 లో కాంట్రాక్టర్లు దాదాపు 6 కోట్ల పనులు చేసినట్టు సమాచారం.మున్సిపల్ అధికారులను సంబంధిత కాంట్రాక్టర్లు పెండింగ్ బిల్లులు నిధి పోర్టల్ లో ఎక్కిస్తే మా బాధలు తీరుతాయని కోరినా పలితంలేకుండా పోయింది.గతంలో చేసిన పనులను పరిశీలించిన తర్వాత ఆలోచన చేస్తానని చెప్పినట్టు తెలుస్తోంది.పనులు పరిశీలించాలని చెపుతున్నారా...హస్తవాసి బాగా ఇవ్వాలని చెప్పకనే చెబుతున్నారా అనే విషయం అర్థం కాని విషయం.గతంలో నంద్యాల మున్సిపాలిటీలో దాదాపు 50 మంది కాంట్రాక్టర్లు ఉండేవారు.పనులు చేసిన బిల్లులు రాకపోవడంతో చాలా మంది కాంట్రాక్టర్లు మున్సిపాలిటీ పనులు మాకొద్దు బాబోయ్ అంటూ పనులు చేయడమే మానేశారు.కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ముందుకు సాగుతుంటే నంద్యాలలో మాత్రం అధికారుల ప్రవర్తన ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే పరిస్తితిలో ఉన్నట్టు కనపడుతుంది.మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో కాంట్రాక్టర్ల బాధలు వర్ణనాతీతం.అధికారుల మొండి వైఖరి విడనాడి కాంట్రాక్టర్ల బిల్లులు ఎక్కించి ఆదుకుంటారని ఆశిద్దాం.అధికారులు బిల్లులు ఎక్కించకపోతే మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,జిల్లా మంత్రులు ఎం.ఎం.డి.ఫరూక్, బిసి.జనార్ధన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి నీ కలిసేందుకు కాంట్రాక్టర్లు సిద్ధం అవుతున్నట్టు సమాచారం.అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరిస్తారని ఆశిద్దాం.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పర్యావరణ దినోత్సవం.

### -మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీఅడ్మిన్.

### -భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించడమే లక్ష్యం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాలతో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో గురువారం నాడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో అడిషనల్ ఎస్పీ తో పాటు రిజర్వు ఎం.టి ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మరియు ఇతర అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలను పెంచే కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిపోతుందని, తద్వారా భూమి చల్లబడుతుందనే అభిప్రాయం ఉంది. జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్, ఆహారాన్ని మొక్కలు అందిస్తున్నాయి. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని, రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలని లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులందరూ భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసులలో జిల్లా ఎస్పీఆదేశాలమేరకు మొక్కలు నాటడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలిపారు.





## రామకృష్ణ పీజీ కళాశాల లో సైబర్ క్రైమ్ పై

# అవగాహన కార్యక్రమం ఏర్పాటు.

### -నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 05:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎన్సిసి క్యాంప్ నందు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ %ా%. వంశీధర్ గారి ఆధ్వర్యంలో నంద్యాల, ఎమ్మిగనూరు, కర్నూలు, ఆదోని మొదలగు ప్రాంతాల నుండి ఎన్సిసి క్యాంప్ కొరకు సుమారు 400 మంది విద్యార్థులు వచ్చిన సందర్భంగా వారికి సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీ రంగంలో అభివృద్ధి చెందుతుంది. దీనిని ఆసరా చేసుకుని సైబర్ క్రైమ్ నేరగాళ్లు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేయడం జరుగుతుందని కాబట్టి విద్యార్థులైన మీరు వీటిపై పరిజ్ఞానం పెంచుకొని మీరు అప్రమత్తంగా ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

మీ యొక్క వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోరాదు. ఉదాహరణకు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, సి వి వి నంబర్ వివరాలు మొదలగునవి ఎవరితోనూ పంచుకోరాదు. 2.మీకు తెలియని నంబర్ల నుండి వచ్చే లింకులను మరియు ఏపీకె ఫైల్ లను ఎట్టి పరిస్థితులలో ఓపెన్ చేయరాదు. 3.మీ పైన కేసులు ఉన్నాయని ఎవరైనా డబ్బులు అడిగితే అలాంటి వారిని నమ్మవద్దు. వారికి ఎలాంటి డబ్బులు పంపించవద్దు. తక్షణమే మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల సహాయం పొందండి.

4.తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మరియు వీడియో కాల్స్ కు స్పందించకండి.

5.సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆఫర్లు ,భారీ డిస్కౌంట్ లకు సంబంధించిన ఈమెయిల్ అప్రమత్తంగా ఉండండి.

6.ఆన్లైన్ ద్వారా పరిచయం అయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దు. వారితో మీ వ్యక్తిగత ఫోటోలు వీడియోలు పంచుకోరాదు. 7.మీ యొక్క బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అయిందని లేదా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని చెబితే నమ్మకండి.

8.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ధ్రువీకరణ పొందని మోసపూరిత లోన్ యాప్ ల ద్వారా ఎట్టి పరిస్థితుల్లో లోన్ తీసుకురాదు.

9.నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఆన్లైన్ లో ఉద్యోగ అవకాశాలు అంటూ వచ్చే మోసపూరిత ప్రకటనపై అప్రమత్తంగా ఉండండి.

10.సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పైన అప్రమత్తంగా ఉండాలి.

ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందండి.





# దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా వ్యాధి పై అవగాహన అవసరం.

-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.

-జూన్ నెల - జాతీయ మలేరియా వ్యతిరేక నెల సందర్భంగా


పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 05:** దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా వ్యాధికి వ్యతిరేకంగా పోరాడేందుకు మలేరియాను నివారించడానికి మరియు ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి ప్రతి సంవత్సరం జూన్ 1 నుండి జూన్ 30 వరకు జాతీయ మలేరియా వ్యతిరేక నెలగా పాటిస్తారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.జూన్ నెల మొత్తం మలేరియా నివారణ మరియు చికిత్స కోసం అన్ని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరు అవగాహన కలిగి ఉండాలి. ఈ వ్యాధిలో ముఖ్యంగా తీవ్రమైన జ్వరం, చలి, వణుకు, వాంతులు, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కన్పించిన వెంటనే ఏ మాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదిస్తే ఉచితంగా పరిక్షలు చేసి వైద్యం అందిస్తారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. కావున ప్రజలందరు అవగాహణతో తోటి వారికి బంధుమిత్రులకు సలహా ఇచ్చి ప్రభుత్వ వైద్యశాల యందు చికిత్స చేయించి మలేరియా వ్యాధిని నిర్ములిద్దామని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.దోమల నివారణకు కొన్ని జాగ్రత్తలు దోమల నిర్మూలనతో మలేరియా వ్యాప్తిని నివారించవచ్చు.దోమల నివారణకై అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలి. పరిసరాలను వీలైనంత వరకూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. కాబట్టి నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటీలేటర్లకు నెట్ అమర్చుకోవాలి. దోమలు ఉన్నాయనుకున్నపుడు క్రిమి సంహారక మందులు చల్లాలి. దోమతెరలను ఉపయోగించాలి.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మొక్కల కుండీలు, పూల కుండీలలో నీళ్ల ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తు ఉండాలి. వాటిలో నీళు తీయడంలో అశ్రద్ధ చేస్తే ఆ నీటిలో దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూత పెట్టుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.



# న్యూ గోల్డెన్ ఎగ్ అండ్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:**





నంద్యాల విశ్వనగర్ రోడ్డులో నూతనంగా ఓర్వకల్లు మండలం వైస్ ఎంపీపీ ఎస్ చాంద్ భాష , నంద్యాల 17 వ వార్డు టిడిపి నాయకులు చాంద్ రెబల్ లు ఏర్పాటుచేసిన న్యూ గోల్డెన్ ఎగ్ అండ్ చికెన్ సెంటర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్, 38 వార్డు టిడిపి ఇన్చార్జ్ బుగ్గ రాముడు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు, 17వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రామ్ మద్దయ్య, అడ్వకేట్ ఖాజా హుస్సేన్, గఫూర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినానికి వెన్నుపోటు పొడిచిన వైసిపి నాయకులు.

-తక్కువ మందితో ర్యాలీ.

-మాజీ ఎమ్మెల్యే,కొందరు కౌన్సిలర్స్,గ్రామీణ నేతలు గైర్హాజర్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:**




రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి వెన్నుపోటు దినం నిర్వహించారు.నంద్యాలలో వెన్నుపోటు దినానికి వైసిపి నాయకులే హాజరు కాకుండా వెన్నుపోటు పొడిచారు.గత 15 ఏళ్లుగా కాంగ్రెస్,వైసిపి పార్టీల్లో ఉంటూ ఎన్నో పదవులు,కోట్లు సంపాదించిన నేతలు కార్యక్రమాన్ని విజయవంతం చేయలేకపోయారు.చాలా తక్కువ మంది 200 నుంచి 250 మాత్రమే హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్,కో అప్షన్ మెంబెర్స్,సర్పంచులు,వివిధ పోస్టులు పొందిన నేతలు గైర్హాజర్ అయ్యారు.ఇక కౌన్సిలర్స్ పట్టు మని పది మంది కూడా రాలేదు.సూపర్ హిట్ అని చెప్పుకునే నాయకులు సంతోషపడుతున్నారు కానీ ఆ పార్టీలో కొందరు నేతలు,కార్యకర్తలు సైతం అధికారంలో ఉన్నా మాకు ఖర్చులు,లేకపోయినా మాకే ఖర్చులు అని చెప్పడం విశేషం.నేతలు బాగుపడ్డారు కానీ కార్యకర్తలు లక్షల్లో నష్టపోయామని చెప్పడం విశేషం.ప్రధాన నాయకులు నంద్యాలకు రాకుండా కోట్లలో వ్యాపారాలు చేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలకు రాకుండా వారు సంపాదించుకుంటున్నారు,సామాన్య కార్యకర్తలను మాకు అంత సీన్ లేదంటూ చెప్పుకోవడం విశేషం.మరో వైపు నాయకులు స్థానికంగా లేకపోవడం ఏదైనా జరిగితే మమ్మల్ని కాపాడేవారు ఎవరు అని ప్రశ్నిస్తున్నారు.పెద్ద పెద్ద నాయకులు కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడుతున్నారు.అధికారంలో ఉన్నప్పుడే పట్టించుకోలేదు,ఇప్పుడు ఎందుకు పట్టించుకుంటారు అని రాలేదని కొందరు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఏదీ ఏమైనా నంద్యాలలో వైసిపి నాయకులు వెన్నుపోటు పొడిచారు.

# కుడా కుండీలను విస్మరించిన మునిసిపల్ అధికారులు.!

**వ్యాపారస్తులకు ప్రచారాలకు పనికి వస్తున్న కుడా కుండీలు.**

**పద్మావతి ఆర్చి నుంచి మొక్కలు లేని కుండీలు దర్శనం.**

**నేతలు,అధికారులు వాటిలో మొక్కలు నాటండి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:**
రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం.... ప్రపంచ పర్యావరణ దినోత్సవం మొక్కలు నాటుదాం...భావితరాలకు దృష్టిలో పెట్టుకొని హరితాంధ్రను చేద్దాం...మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం అనే మాటలు ఈ ఒక్కరోజు మాత్రమే వినిపిస్తాయి.రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ నాయకులు,అధికారులు ఈ ఒక్క రోజు చేసే హడావిడి అంతా ఇంత కాదు.ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలల వద్ద మొక్కలు నాటి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం ప్రతి ఏటా జరుగుతున్న తతంగమే.కష్టానికి ప్రతిఫలం లభించడం లేదు.మొక్కలు నాటిన తర్వాత సంరక్షణ అందరూ మరచిపోవడం,తిరిగి పర్యావరణ దినం రోజు షరా మామూలే.ఈ నేపథ్యంలో గతంలో నంద్యాలలో పర్యావరణం కలుషితం కాకుండా కుడా ఆధ్వర్యంలో పద్మావతి ఆర్చి నుంచి నూనె పల్లె వరకు మొక్కలు పెంచేందుకు పెద్ద,పెద్ద కుండీలను ఏర్పాటుచేశారు.నేతలు,అధికారులు మొక్కలు నాటడంతో ఎందరో సంతోషించారు.మూన్నాళ్ళ ముచ్చటగా మొక్కలకు నీళ్ల పోయకపోవడంతో ఎండిపోయాయి.కొన్ని కుండీల్లో మట్టి ఎక్కడికి పోయిందో అర్థం కాని పరిస్థితి.రాజకీయ నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఫుట్ పాత్ పై ఉన్న కుండీలలో మొక్కలు లేకపోవడంతో కొందరు వ్యాపారస్తులు వాటిలో తమ దుఃఖాలకు సంబంధించిన బోర్డు లు పెట్టుకున్నారు.దాదాపు 50 నుంచి 60 కుండీలు మొక్కలు లేక నిరుపయోగంగా మారిపోయాయి.రాజకీయ నాయకులు,అధికారులు కుండీలను వరస క్రమంలో పెట్టి కుండీల్లో మట్టి నీ నింపి మొక్కలు నాటితే పచ్చదనం కనిపిస్తుంది.ప్రభుత్వం,అధికారులు ఇప్పటికైనా కుండీల్లో మొక్కలు నాటుతారని ఆశిద్దాం.రాజకీయ నాయకు,అధికారులు కాకుండా పర్యావరణ ప్రేమికులు వీటిపై దృష్టిపెట్టి మొక్కలు నాటుతారని ఆశిద్దాం.













# గోవుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా నిఘా.

-బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పీస్ కమిటీలతో సమావేశాల ఏర్పాటు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూన్ 05:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా నాలుగు సబ్ డివిజన్లలోని పోలీసు అధికారులకు గోవుల అక్రమ రవాణా జరగకుండా వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలలో సంబంధిత ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది సహాయంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసుకుని నిరంతరం క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి.ఈద్గాల వద్ద పోలీస్ అధికారులు గోవధ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తుండాలి.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పీస్ కమిటీలు ఏర్పాటు చేసి బక్రీద్ పండుగ త్యాగానికి గుర్తుగా ప్రశాంత వాతావరణంలో పండుగను ఆచరించాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనరాదని ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని కమిటీ సభ్యులకు పోలీసు అధికారులు వివరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# ప్రజలకు వెన్నుపోటు.. బాబాయికి గొడ్డలి పోటు.

**వెన్నుపోటుకు మారుపేరు వైసీపీ.**

**గొడ్డలిపోటు దినం కూడా జరుపుకోండి.**

**కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించడాని కే వైసిపి జగన్ ముఠా ఆడుతున్న ధర్నాల డ్రామా.**

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వహిద్ హుస్సేన్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 05:**
అరాచక పాలన నుంచి విముక్తి పొందిన రోజు జూన్ 4..జగన్‌రెడ్డి విధ్వంసకర పాలనతో విసిగిన ప్రజలు నరకాసురుడి పాలన నుంచి విముక్తి కోసం ఓటు రూపంలో తీర్పు ఇచ్చిన రోజు అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వహిద్ హుస్సేన్ పత్రిక ప్రకటనలో అన్నారు. నిజానికి ఈ రోజును ప్రజలు దీపావళిగా జరుపుకోవాలి. కానీ, వైసీపీ నాయకులకు ప్రజా తీర్పు వెన్నుపోటులా కనిపిస్తోందంటే ప్రజాస్వామ్యం పట్ల వైసీపీ పార్టీకి ఎంత గౌరవం ఉందో స్పష్టమవుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించడం వెన్నుపోటు కాదా. అని ప్రశ్నించారు మద్యపాన నిషేధం అనే బూటకపు హామీతో అధికారంలోకి వచ్చి కల్తీ మద్యంతో 30,000 మంది అక్కచెల్లెమ్మలకు పసుపు-కుంకుమ దూరం చేసి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అని ప్రశ్నించారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులను మోసం చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరు? జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతను మోసం చేసి వెన్ను పోటు పొడిచింది ఎవరు?
అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతామని ఐదేళ్ల పాటు ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచింది మీరు అలాగా అని నిలదీశారు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని మహిళలను వెన్నుపోటు పొడిచింది ఎవరు? అని ప్రశ్నించారు. అన్నక్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడు జగన్ కాదా అని అన్నారు
ల్యాండ్, ఇసుక, మైనింగ్, మద్యం స్కామ్‌ల నుంచి ప్రజల దృష్టిని మళ్లించ డానికి, ప్రజాహితంగా సాగుతున్న కూటమి పాలనను చూసి ఓర్చుకోలేక నిత్యం ఏదో ఒక డ్రామాతో, డ్రామా ఆర్టిస్టులతో ప్రజాక్షేత్రంలో చచ్చిపోయిన పార్టీని బతికించు కోవడానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ అధినేతకు, నాయకులకు బుద్ధి రావడం లేదు. అనిగొడ్డలి పోటు దినం, సొంత చెల్లి-తల్లిని గెంటేసిన దినం, అమ్మ మీద కేసు పెట్టిన దినం ఎప్పుడు జరుపుకుంటారో కూడా వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని వహిద్ హుస్సేన్ హితవుపలికారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 6 జూన్ 2025

# మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన కల్పించండి.

## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

### -జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.














**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 05:**
పర్యావరణాన్ని పరిరక్షించి వాతావరణ సమతుల్యతకు ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణంలోని మునిసిపల్ హైస్కూల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, డిఇఓ జనార్దన్ రెడ్డి, సామాజిక అడవుల డిఎఫ్ఓ నాగమనేశ్వరి తదితరులు పాల్గొని జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రజల చేరువకు తీసుకెళ్లి వారిలో చైతన్యం రేకెత్తించి ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. గతంలో నంద్యాల ప్రాంతమంతా చెట్లతో నిండిపోయి ఉండేదని ప్రజల అవసరాలు, అభివృద్ధి నిమిత్తం చెట్లను తొలగించి రహదారులను విస్తరించడం, భవనాలు నిర్మించడం తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని చరిత్ర పునరావృతమై మళ్ళీ మొక్కలు పెంచేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి వాతావరణ సమతుల్యతకు తోడ్పాటు అందించాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో నంద్యాల నుండి ఆళ్లగడ్డ వరకు చెరువు కట్ట నుండి మహానంది వరకు రోడ్లకు ఇరువైపులా పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవని రహదారి విస్తరణలో చెట్లన్నటిని తొలగించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. వాటి స్థానంలో మళ్లీ మొక్కలు పెంచి మహావృత్యాలుగా పెరిగేంతవరకు సమర్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని మంత్రి అధికారులను సూచించారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మొక్కలు పెంచేందుకు ఉత్సాహం చూపాలని మంత్రి సూచించారు. చెట్లే మానవుని మనుగడకు ఆధారమని... రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటడంతోపాటు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమ సందర్భంగా రాష్ట్రమంతటా కోటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలకాలన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మొక్కలు నాటడానికి శాఖల వారీగా పక్కా ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత కూడా చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఉద్యానవనం, అటవీ శాఖ అధికారుల ద్వారా అవెన్యూ, బ్లాక్, బండ్ ప్లాంటేషన్ తో పాటు ఇతర ఖాళీ ప్రదేశాలు ఉన్న చోట మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ శాఖ, ఉపాధి హామీ నర్సరీలలో వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయని, మొక్కలు నాటాలనుకునే వారికి అటవీ శాఖ నర్సరీ వారు ఉచితంగానే ఇవ్వడం జరుగుతుందని సదరు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున మొక్కల పెంపకంలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చెట్లు తొలగించడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని అధిక ఉష్ణోగ్రతలు పెరగడం, వేడి గాలుల వల్ల త్వరగా అలసిపోయి శారీరికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అలాకాకుండా ఆనందకరమైన జీవితాన్ని పొందాలంటే మొక్కలు నాటడంతో పాటు బాధ్యతగా వాటికి అవసరమైన పోషకాలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "ప్లాస్టిక్ నిషేధం" పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెత్తతో పాటు ప్లాస్టిక్ ను తగలబెట్టడం ద్వారా విడుదలయ్యే వాయువుల వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ముగ జీవాలు ఆహార అన్వేషణ సమయంలో ఆహారంతో పాటు ప్లాస్టిక్ ను తినడం ద్వారా అనారోగ్యం బారిన పడే అవకాశం వుందన్నారు. అందుకుముందుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వాడకం మానవుల జీవనశైలిలో భాగం అవ్వడం వల్ల క్రమ క్రమంగా వాటి వాడకాన్ని తగ్గించడానికి ప్రజలు సహకరిస్తే భవిష్యత్తు తరాలకు



ఎంతో స్వచ్ఛమైన గాలి, ఆహారం ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా పంట పొలాల్లో అధిక శాతం రసాయనాలు వాడడం వల్ల భూసారం తగ్గుతుందని అలా కాకుండా ప్రకృతి సహజసిద్ధమైన ఎరువులు వాడడం ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతకు ముందు ఫారెస్ట్ కన్జర్వేటర్ కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, డిఇఓ జనార్దన్ రెడ్డి తదితరులు మొక్కల పెంపకం, చెట్ల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. నారాయణ కళాజాత బృందం వారి కళారూపం, గురురాజ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---



## కోర్టు ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది మూడవ అదనపు జిల్లా జడ్జి మరియు జ్యుడీషియల్ ఆఫీసర్స్ అందరూ ముఖ్య అతిథులుగా హాజరై మన నంద్యాల న్యాయవాదులు అందరూ కలిసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని నాటిన వారు ప్రతి రోజు నీళ్లు పోసి పెంచే బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరారు.. ఈ మొక్కలు మనోహర్ రెడ్డి అడ్వకేట్ మొక్కలు డొనేట్ చేశారు నంద్యాల బార్ అసోసియేషన్ తరపున జీవీ మనోహర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు...

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి.

### కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 05:**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావడం వల్ల పర్యావరణానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్, ప్రొహిబేషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆవరణంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు గాను పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్, ప్రొహిబేషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆవరణంలో సుమారుగా 120 మొక్కలు నాటడం జరిగిందన్నారు.






మొక్కలు నాటి అక్కడితో వదిలేయకుండా రోజు వాటికి కొంత సమయం కేటాయించి వాటికి నీరు అందించడం ద్వారా భవిష్యత్తులో మంచి నీడనిచ్చి ప్రాణవాయువును కల్పిస్తుందన్నారు. 76వ వన మహోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క థీమ్ 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే అవకాశం ఉంటుందన్నారు.

## ఐరా కార్యాలయ ప్రారంభానికి

# జర్నలిస్టులందరూ ఆహ్వానితులే..!

- ఐరా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్న మైనార్టీ, న్యాయశాఖ మంత్రివర్యులు ఫరూఖ్
- మంత్రి చేతుల మీదుగా సీనియర్ పాత్రికేయులకు ఘన సన్మానం
- ఐరా రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ నారాయణ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 05:**
ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ నిత్యం సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల రక్షణ కోసం ఐఆర్ఏ పని చేస్తుందని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమాచారం అందించడంలో నిత్యం పరితపిస్తూ సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బతుకులు మారలేదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. ఐఆర్ఏ జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా మాట్లాడుతూ రానున్న కాలంలో జర్నలిస్టులకు ప్రభుత్వం అందించాల్సిన అన్ని రాయితీలు, పథకాలు అందించేందుకు ఐఆర్ఏ కృషి




చేస్తుందన్నారు. ప్రతి పాత్రికేయునికి అండగా ఐఆర్ఏ నిలుస్తుందన్నారు. జర్నలిస్టుల కుటుంబాల భవిష్యత్తు అండగా నిలుస్తుందన్నారు. అనంతరం ఐఆర్ఏ గౌరవ సలహాదారు ఆంధ్రప్రభ బ్యూరో జయప్రకాష్ మాట్లాడుతూ వృత్తిలో చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా వృత్తి విషయంలో స్వేచ్ఛగా వార్తలు రాసే వాతావరణం ప్రభుత్వాలు కల్పించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు, జీవిత బీమా వంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం నంద్యాల జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐఆర్ఏతో నంద్యాల జిల్లాలో మార్పు వస్తుందని నాణ్యమైన జర్నలిజానికి ఐఆర్ఏ అండగా నిలుస్తుందన్నారు. యూనియన్లకు అతీతంగా ఐఆర్ఏ పనిచేస్తుందని, సమస్య ఏదైనా సావధానంగా పరిష్కరించేందుకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ముందుంటున్నారు. కార్యక్రమంలో ఐఆర్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, ఐఆర్ఏ జిల్లా జనరల్ సెక్రటరీ రంగా రావు, సీనియర్ పాత్రికేయులువిజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



నంద్యాల, జూన్, 05:
జిల్లాలో ఈనెల 6వ తేదీ నుండి 30వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో మెగా డీఎస్సీ నిర్వహణపై సంబంధిత అధికారులతో కోఆర్డినేషన్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఏఎస్పి మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, డీఈఓ జనార్దన్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించే మెగా డీఎస్సీ పరీక్షలకు ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డీఎస్సీ పరీక్షలకు 33,684 మంది అభ్యర్థులు హాజరవుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో శ్రీ రామకృష్ణ డిగ్రీ మరియు పీజీ కాలేజీలు, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్, ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజ్, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలో పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు సజావుగా నిర్వహించడానికి గాను ఐదు మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లను నియమించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు.



## ఆమిర్ ఖాన్‌తో లోకేశ్ కనకరాజ్ సినిమా..
# అఫీషియల్ ప్రకటన

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్టులపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. ప్రముఖ తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో కలిసి ఓ భారీ సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఆమిర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆయన ఈ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు.కొంతకాలంగా ఆమిర్ ఖాన్ తదుపరి సినిమాల గురించి ఇండస్ట్రీలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా 2014లో సంచలన విజయం సాధించిన 'పీకే' సినిమాకు సీక్వెల్ రానుందని, అలాగే భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ కూడా చేయనున్నారని ప్రచారం జరిగింది. అయితే, 'పీకే' సీక్వెల్ వార్తలను ఆయన ఖండించారు. లోకేశ్ కనగరాజ్‌తో చేయబోయే సినిమా గురించి స్పష్టతనిస్తూ, "నేను, లోకేశ్ కలిసి ఓ సినిమా చేస్తున్నాం. అది సూపర్ హీరో జానర్‌కు చెందిన కథ. భారీ స్థాయిలో తెరకెక్కే యాక్షన్ సినిమా ఇది. 2026 ద్వితీయార్ధంలో ఈ సినిమా షూటింగ్ మొదలవుతుంది" అని ఆమిర్ తెలిపారు.

# 'పెద్ది'తో జాయిన్ అయిన జాన్వీ !



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌గా రూపొందుతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే విడుదల తేదీని ఫిక్స్ చేశారు. వచ్చే ఏడాది సమ్మర్‌కి ముందే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు బుచ్చిబాబు నుంచి ప్రకటన వచ్చింది. అధికారికంగా పోస్టర్‌ను సైతం విడుదల చేయడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుచ్చిబాబుకు ఉన్న కమిట్‌మెంట్ నేపథ్యంలో ఏమాత్రం ఆలస్యం కానివ్వకుండా అనుకున్న తేదీకి కచ్చితంగా పెద్ది సినిమాను తీసుకు వస్తాడు అనే విశ్వాసం ను ఆయన్ను నమ్మిన వారు, ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండేవారు చెబుతున్నారు.
ఉప్పెన సినిమాలో హీరోయిన్ కృతి శెట్టిని ఎంత అందంగా చూపించాడో మనం అంతా చూశాం, అంతే కాకుండా సినిమా కథలో ఆమె పాత్ర ప్రాముఖ్యత ఏంటో కూడా అందరికీ తెలిసిందే. ఆయన గురువు సుకుమార్ సైతం హీరోయిన్స్‌కు చాలా ప్రాముఖ్యత కల్పిస్తారు. పుష్ప లో రష్మిక రోల్ ఏంటో అందరికీ తెలిసిందే. గురువును ఫాలో అవుతూ తన ప్రతి కథలోనూ హీరోయిన్స్‌కు బుచ్చిబాబు పెద్ద పీట వేసే విధంగా రాసుకున్నట్లు తెలుస్తోంది. అదే నిజం అయితే పెద్ది సినిమాలో హీరోయిన్‌గా కనిపించబోతున్న జాన్వీ కపూర్‌కి లీడ్ రోల్ లభించే అవకాశాలు ఉన్నాయి. ఆ మధ్య పెద్ది లో జాన్వీ కపూర్ ఎలా ఉంటుంది అనే విషయంలో క్లారిటీ ఇచ్చారు.ఇప్పటికే రెండు మూడు షెడ్యూల్స్‌ను పూర్తి చేసినప్పటికీ హీరోయిన్ జాన్వీ కపూర్ రెండు మూడు రోజులు తప్ప ఎక్కువగా షూటింగ్‌లో పాలుపంచుకోలేదు. ఎట్టకేలకు రామ్ చరణ్‌తో కలిసి జాన్వీ కపూర్ ఫుల్ లెంగ్త్ పాత్రలో నటిస్తుంది. అందుకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం చరణ్, జాన్వీ కాంబోలో సన్నివేశాలు షూట్ చేస్తున్నారని, త్వరలోనే సినిమా నుంచి రొమాంటిక్ నెంబర్ షూటింగ్ అప్‌డేట్ కూడా వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి రామ్ చరణ్, జాన్వీ కపూర్‌ల జోడీని వెండి తెరపై చూడాలని కోరుకుంటున్న అభిమానులకు పెద్ది సినిమాతో ఆ డ్రీమ్ నెరవేరబోతుంది. జాన్వీ కపూర్ మరోసారి అందాలతో కిల్ చేస్తుందేమో చూడాలి.
పెద్ది సినిమాలో రామ్ చరణ్ లుక్ విషయంల క్లారిటీ ఉంది. పల్లెటూరి ఆటగాడిగా కనిపించబోతున్నాడు.



# ప్రతి అంశమూ ఇప్పుడు రాజకీయమే..
## -కమల్ కన్నడ వ్యాఖ్యలపై రానా

ప్రముఖ నటుడు కమల్ హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడంతో ఆయన నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో నిషేధానికి గురైంది. నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలవుతున్నప్పటికీ కర్ణాటకలో మాత్రం రిలీజ్‌కు నోచుకోలేదు. ఈ పరిణామాలపై టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి స్పందించాడు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'రానా నాయుడు 2' వెబ్‌సిరీస్ ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కమల్ హాసన్ వివాదంపై రానా తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు."సోషల్ మీడియా అనేది అభిప్రాయాలు వ్యక్తపరిచే వేదికగా మారిపోయింది. ఒకప్పుడు ఇలాంటి పరిస్థితి లేదు. ఇప్పుడు ప్రతి చిన్న విషయం కూడా రాజకీయ రంగు పులుముకుంటోంది, వివాదాస్పదంగా మారుతోంది" అని రానా పేర్కొన్నాడు. 'తమిళం నుంచే కన్నడ పుట్టింది' అన్న కమల్ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో నిషేధించాలంటూ ఆ రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయించింది.న్యాయస్థానం ఈ విషయంలో జోక్యం చేసుకుని అసహనం వ్యక్తం చేసినప్పటికీ కమల్ మాత్రం కేఎఫ్‌సీసీకి రాసిన లేఖలో క్షమాపణ చెప్పకపోవడం గమనార్హం. అంతేకాకుండా, తన సినిమాను కర్ణాటకలో విడుదల చేయబోనని కమల్ హాసన్ కోర్టుకు తెలియజేశాడు. దీంతో, 'థగ్ లైఫ్' సినిమా నేడు కర్ణాటక మినహా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ఈ అంశంపై బాలీవుడ్ నటుడు అభిషేక్ బెనర్జీ కూడా స్పందించాడు. "ప్రస్తుతం కన్నడ-తమిళ భాషలపై ఎలాంటి చర్చ నడుస్తోందో, నేను ముంబయి వచ్చిన కొత్తలో మరాఠీ-బిహారీ భాషలపై కూడా ఇలాంటి చర్చే జరిగింది. కొందరు కేవలం అటెన్షన్ కోసమే ఇలాంటి వివాదాలు సృష్టిస్తుంటారు" అని అన్నాడు.




# అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు

### వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్‌లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి.దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఃఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.

# హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

### విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం



ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.

# రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి

### ఆన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ



రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్టులతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ -టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు- సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.